**0202 (New Syllabus)**
**(TS)**

**B**

Total No. of Questions - **16**

Total No. of Printed Pages - **4**

Regd. No. | | | | | | | | | | |

## Part - II

## TELUGU, Paper - II

## (Second Language)

***Time : 3 Hours*** ***Max. Marks : 100***

**సూచనలు :** 1) ప్రశ్న పత్రం ప్రకారం వరుస క్రమంలో సమాధానాలు రాయాలి.

2) ఒక్క మార్కు ప్రశ్నల జవాబులను కేటాయించిన ప్రశ్న క్రింద వరుస క్రమంలో రాయాలి.

**I.** క్రింది పద్యాలలో ఏదైనా ఒక పద్యానికి ప్రతిపదార్థము తాత్పర్యాలను రాయండి. **1 × 8 = 8**

1) ధరణీపాలునకున్ ధనాధిపతికిన్ దారిద్ర్య సంతాపికిన్
సరసోల్లాసికి సత్యవాదికిని సత్సంతాన సంశోభికిన్
వరుస గన్నడు నీ మహత్త్వము భళీ వర్ణింపగా శీక్తులె
వ్వరు నీ కెద్ది సమానమౌను ధరణీ భాగంబునన్ శాంతిరో.

2) అది సభయే ప్రియం బెసఁగ నార్యులు నిల్వరయేని? నార్యులే
మదిఁ దలఁపంగ వారలు సమంచిత ధర్మము వల్కరేని? న
ట్టిదియును ధర్మవే తగ ఘటించిన నిక్కము లేద యేనిఁ? దాఁ
బదిలపునిక్కమే యొక నెపంబిడు చొప్పగునేని భూవరా!

**II.** క్రింది వానిలో **ఒకదానికి** ప్రశ్నకు 20 పంక్తులలో సమాధానం రాయండి. **1 × 6 = 6**

1) పరమశివుడు రుణగ్రస్తుడైనపుడు బెజ్జమహాదేవి తల్లడిల్లిన తీరును తెలపండి.

2) 'ఆరుద్ర పురుగు' కవితా సారాంశాన్ని రాయండి.

**III.** క్రింది వానిలో **ఒక** ప్రశ్నకు 20 పంక్తులలో సమాధానం రాయండి. **1 × 6 = 6**

1) సినారె కవిత్వంలోని మానవతా భావాలను వివరించండి.

2) మాతాజీ మహారాణి, మేడం బికాజీ రుస్తుం కామాల పోరాట స్ఫూర్తిని వివరించండి.

**IV.** క్రింది వానిలో ఏవైన **రెండు** ప్రశ్నలకు 15 పంక్తులలో సమాధానం రాయండి. 2 × 4 = 8

1) చంద్రం పాత్రను వివరించండి.

2) దుష్టపంచాయితి నాటక ఇతివృత్తాన్ని వివరించండి.

3) 'స్వాతంత్ర్య వాహిని' నాటికలోని పాత్రల స్వభావాన్ని రాయండి.

4) అగ్గిరావు పాత్రను పరిచయం చేయండి.

**V.** క్రింది వానిలో ఏవైనా **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. 2 × 3 = 6

1) నీ కొడుకు నుల్లము నున్నటు లాడగూడునే.

2) కులాలన్ని మంచివే మనిషి మంచివాడైతే.

3) నీటిలో జారవిడిచిన బతుకమ్మల్లా కనిపిస్తాయి.

4) తల్లి పాముల నేలధరింపనిచ్చు.

**VI.** క్రింది వానిలో ఏవైనా **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. 2 × 3 = 6

1) దేవుడు మనమొర ఆలకించాడు తండ్రీ.

2) ఈ ఇంట్లో అంతా పెత్తనం చెలాయించే వారేనే.

3) వాన వరదకు మట్టికొట్టుకుపోతె?

4) ఎప్పటికీ అహింసే గెలుస్తుంది.

**VII.** క్రింది వానిలో ఏవైనా **రెండింటికి** సంగ్రహ సమాధానములు రాయండి. 2 × 2 = 4

1) బెజ్జమహాదేవి లింగమూర్తికి స్నానం చేయించిన తీరును తెలపండి.

2) హరిజనుల దీనస్థితిని వివరించండి.

3) కవి భారత దేశాన్ని దేనితో పోల్చాడు? ఎందుకు?

4) రైతులేని రాజ్యం ఎలా వుంటుందని కవి అన్నాడు?

**VIII.** క్రింది వానిలో ఏవైనా **రెండింటికి** సంగ్రహ సమాధానాలు రాయండి. 2 × 2 = 4

1) ప్రకృతి– సంస్కృతికి భేదాన్ని రాయండి.

2) ఎటువంటి విషయాల మీద రామస్వామి ఉపన్యాసాలు ఇచ్చేవాడు?

3) అనాహుత పక్షులని రచయిత వేటి గురించి అన్నాడు? ఎందుకన్నాడు?

4) తెలంగాణ జాతీయాలను తెలపండి.

**IX.** క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. $6 \times 1 = 6$

1) 'కృషితో నాస్తి దుర్భిక్ష్యం' అంటే ఏమిటి?
2) సురవరం ప్రతాపరెడ్డి తల్లిదండ్రు లెవరు?
3) కవి ఏ భూతం కూలాలని ఆశిస్తున్నాడు.
4) సౌజన్యానికి నిధి ఎవరు?
5) బుద్ధుడు ఎక్కడికి చేరుకున్నాడు?
6) పాల్కురికి సోమన ఏ శతాబ్దం వాడు?
7) కవి నరజాతిని దేనితో పోల్చాడు?
8) పచ్చని వరహాకంటె కూడా ఏది విలువైనది?

**X.** క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. $6 \times 1 = 6$

1) తెలుగు భాష ఏ భాషా కుటుంబానికి చెందినది.
2) కళ్ళకలకను తెలంగాణలో ఏమంటారు.
3) నర భోక్తులు ఎవరు?
4) భారత ప్లేటో అని ఎవరికి పేరు.
5) రామస్వామి నెలకొల్పిన సంస్థపేరు ఏమిటి.
6) స్వాతంత్ర్యోద్యమ తొలితరం పోరాటంలోని వీరనారీమణులు ఎవరు?
7) మంచి పంటలు పండుటకు ఏమి కావాలి?
8) ఇరివెంటి కృష్ణమూర్తి ఏ అంశం పైన డాక్టరేటు చేసాడు?

**XI.** క్రింది వానిలో **ఒకదానికి** లక్షణాలు తెలపండి ఉదాహరణతో సమన్వయించండి. $1 \times 6 = 6$

1) ఉత్పలమాల　　2) తేటగీతి　　3) శార్దూలము

**XII.** క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. $6 \times 1 = 6$

1) మత్తేభ పద్యంలోని యతిస్థానం ఏది?
2) ప్రాస నియమము అంటే ఏమిటి?
3) సీస పద్యానికి అనుబంధంగా ఏ పద్యం రాయాలి?
4) కంద పద్యం ఆరవగణంలో ఏ గణాలు ఉండాలి?
5) చంపక మాలలోని ఎన్ని అక్షరాలు ఉంటాయి?
6) సూర్య గణాలు ఏవి?
7) గురువు అనగానేమి?
8) ఉపజాతి పద్యాల ప్రత్యేకత ఏమిటి?

**XIII.** క్రింది వానిలో ఒకదానికి లక్షణాలు తెలిపి ఉదాహరణతో సమన్వయించండి.? **1 × 6 = 6**

1) లాటానుప్రాస 2) ఉత్ప్రేక్షాలంకారం 3) స్వభావోక్తి అలంకారము

**XIV.** క్రింది ప్రశ్నలలో ఆరింటికి ఒక వాక్యంలో సమాధానం రాయండి. **6 × 1 = 6**

1) అర్థాలంకారాలు అంటే ఏమిటి?
2) ఉపమా వాచకాలు ఏవి?
3) అంత్యానుప్రాసకు ఉదాహరణ రాయండి.
4) 'ఆ నగర మందలి మేడలు ఆకాశమంటు చున్నవి' ఇందులో ఏ అలంకారం ఉంది?
5) రూపకాలంకారానికి ఉదాహరణ వ్రాయండి.
6) 'చిటపట చినుకులు పటపట కురిసెను' ఇందులోని అలంకారం ఏది?
7) 'పాప సంహరుడు హరుడు' లో మొదటి హరుడుకు అర్థం ఏమిటి?
8) 'తేమా దనుజుల గెలవలేమా' వాక్యంలోని అలంకారం పేరేమి?

**XV.** ఈ క్రింది విషయాన్ని 1/3 వంతు సంక్షిప్తీకరించండి. **1 × 6 = 6**

1914 లో ఢాకాలో జన్మించిన ఉజ్జ్వల, విప్లవోద్యమంతో సంబంధమున్న జమీందారు కూతురు 14 సంవత్సరాలు ఉన్నప్పుడు. ఆమెను తండ్రి ఆయుధాలు చేరవేసే పనికి ఉపయోగించుకున్నాడు. ఉజ్జ్వల తన మెట్రిక్యులేషన్ చదువు పూర్తి చేసుకున్న అనంతరం స్నేహితులను కలిసే నెపంతో విప్లవ సహచరులను చేరుకుంది. అక్కడున్న భవానీ భట్టా చార్య, రవి బెనర్జీ, మనోరంజన్‌లతో కలిసి డార్జిలింగ్ గవర్నర్‌ను రేసుకోర్టులో పేల్చివేసే ఎత్తుగడను వేసుకుంది. తృటిలో ఆ గురి తప్పి పోవడంతో ఎంతో చాకచక్యంగా పారిపోయినప్పటికీ చివరిగా పట్టుబడి జైలుకు వెళ్ళింది. విడుదలైన తరువాత నేతాజీ సైన్య విభాగాన్ని నడపడంలో పాలు పంచుకుంది. స్వాతంత్ర్యానంతర కాలంలో సమాజసేవ చేయడమే కాక 'పాల్ నికేతనం' అనే సంస్థను నడిపింది. 1948 లో పేరుపొందిన విప్లవకారుడు భూపేంద్ర రక్షిత కిషోర్‌ను వివాహమాడింది.

**XVI.** అ) క్రింద పేర్కొన్న పదాల ఆధారంగా చేసుకుని వైద్యునితో సంభాషణ రాయండి. **1 × 5 = 5**

క్రికెట్ ఆడటం – దెబ్బతగలడం – నొప్పి ఫస్ట్‌ఎయిడ్ – మందులు – కాపడం – పథ్యం

ఆ) క్రింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో సమాధానాలు రాయండి. **5 × 1 = 5**

1) భాషాభాగాలు ఎన్ని
2) అవ్యయం అంటే ఏమిటి?
3) విశేషణానికి ఉదాహరణ రాయండి.
4) నామవాచకం అంటే ఏమిటి?
5) ప్రీతమ్ నిద్రిస్తుంది వాక్యంలో నిద్రిస్తుంది ఏభాషా భాగము.